అట్టహాసంగా అర్బన్ డే

- నగరంలో 2కె రన్ ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్ అంకిత్
- మున్సిపల్ కార్మికులకు వైద్యశిబిరం
- మెప్మా ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు



నగరంలో 2కె రన్ ప్రారంభిస్తున్న అడిషనల్ కలెక్టర్ అంకిత్

నిజామాబాద్ సిటీ: ప్రజాపాలన–విజయోత్సవాల్లో భాగంగా కార్పొరేషన్ పరిధిలో మంగళవారం 'అర్బన్ డే' అట్టహాసంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ దిలీప్ పర్యవేక్షణలో మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నగరంలో 2కె రన్‌ను అడిషనల్ కలెక్టర్ అంకిత్ ప్రారంభించి, పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ కార్మికులకు రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు ఇచ్చారు. గౌతంనగర్‌లో మెప్మా ఆధ్వర్యంలో మహిళల కుట్టు మిషన్ కేంద్రాన్ని కమిషనర్ ప్రారంభించారు. మెప్మా మహిళా సంఘాలకు రుణాలకు సంబంధించిన చెక్కులను కమిషనర్ పంపిణీ చేశారు. 128 ఎస్‌హెచ్‌జీ గ్రూపులకు రూ. 11కోట్ల చెక్కులు పంపిణీ చేశారు. ఇందిరా మహిళాశక్తి పథకం కింద 32మందికి రూ.1కోటి చెక్కు ఇచ్చారు. 50మంది వీధి విక్రయదారులకు రూ.15లక్షల విలువగల చెక్కులు అందించారు. మెప్మా ఆధ్వర్యంలో రుణాలు పొందిన స్వయం శక్తి సంఘాల వారితో స్టాల్స్ ఏర్పాటుచేశారు. స్త్రీనిధి ద్వారా రుణాలు పొంది, ఆర్థిక స్వావలంభన పొందిన గ్రూపు సభ్యులు స్టాల్స్ ఏర్పాటుచేశారు. కార్పొరేషన్ పరిధిలో డంపింగ్‌యార్డుకు చెందిన వారు తయారుచేసిన ఎరువుల స్టాల్‌ను కమిషనర్ పరిశీలించారు. అనంతరం రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో స్వయం సహాయక సంఘాల సభ్యులు, మున్సిపల్ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనర్ దిలీప్ మాట్లాడుతూ.. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. అడిషనల్ కలెక్టర్ అంకిత్, మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్, డిప్యూటీ కమిషనర్ రాజేంద్ర కుమార్, అడిషనల్ కమిషనర్ శంకర్, మున్సిపల్ మేనేజర్ జనార్దన్, మున్సిపల్ టౌన్‌ప్రాజెక్టు ఆఫీసర్ చిదుర రమేష్, సీవోలు శోభ, అశోక్, సంతోష్, అర్చన, లావణ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


గౌతంనగర్‌లో ప్రారంభించిన కుట్టుమిషన్‌కేంద్రం


మెప్మా స్టాల్స్ పరిశీలిస్తున్న అధికారులు


రుణాల చెక్కులు పంపిణీ చేస్తున్న అధికారులు

మహేష్ కుమార్ గౌడ్ క్రికెట్ టోర్నీ ప్రారంభం

నిజామాబాద్‌నాగారం: నగరంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో మంగళవారం టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ క్రికెట్ టోర్నీ అట్టహాసంగా ప్రారంభమైంది. నగర ఏసీపీ రాజావెంకట్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై క్రికెట్ ఆడుతూ సందడి చేశారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని ప్రారంభించారు. ఏసీపీ మాట్లాడుతూ.. క్రీడాకారులను ప్రోత్సహించడానికి టోర్నీ నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడాకారులు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పీసీసీ లీగల్‌సెల్ ఉపాధ్యక్షుడు దయాకర్‌గౌడ్, ఆర్గనైజర్ శ్రీనివాస్‌గౌడ్, ఎర్రం గంగాధర్, మీర్జా మజీద్‌భేగ్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



బ్యాటింగ్ చేసి, క్రికెట్ టోర్నీని ప్రారంభిస్తున్న ఏసీపీ రాజా వెంకట్‌రెడ్డి.. పోటీలను తిలకిస్తున్న అతిథులు

సమస్యల పరిష్కారానికి కృషి



నిజామాబాద్ అర్బన్: ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టీఎన్జీవోఎస్ జిల్లా అధ్యక్షుడు సుమన్ అన్నారు. నగరంలోని టీఎన్జీవోఎస్ భవన్‌లో మంగళవారం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగులు సమస్యలతో వస్తే తక్షణమే పరిష్కరిస్తానన్నారు. టీఎన్జీవోఎస్ సభ్యత్వ నమోదుకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, కేంద్ర ఉపాధ్యక్షుడు గైని గంగారం, కేంద్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, చిట్టి నారాయణరెడ్డి, పెద్దోళ్ల నాగరాజు, సుంకరి దినేష్‌బాబు, ఆకుల ప్రసాద్, వనమాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ఖలీల్‌వాడి: ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలని ట్రాఫిక్ సీఐ ప్రసాద్ అన్నారు. నగరంలోని ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఆటోడ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని తెలిపారు. నిబంధనలు పాటించకుంటే జరిమానాలు, కేసులు నమోదు చేస్తామని తెలిపారు. వాహనాదారులు తమ వాహనాలకు సంబంధించిన పత్రాలు దగ్గర ఉంచుకోవాలన్నారు. రోడ్డు మధ్యలో పార్కింగ్ చేయవద్దని, మద్యం సేవించి ఆటోలు నడపవద్దన్నారు. ట్రాఫిక్ ఎస్సై సుమన్, సిబ్బంది తదితరులు ఉన్నారు.



తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

జక్రాన్‌పల్లి: మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో మంగళవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భవిత సెంటర్‌లో ప్రత్యేక అవసరాలు గల దివ్యాంగులకు నైపుణ్యత ఆధారంగా ఆటల పోటీలను నిర్వహించారు. ఎంపీడీవో సతీష్‌కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఆటల పోటీల్లో గెలుపొందిన దివ్యాంగులకు బహుమతులను అందజేశారు. ఎంఈవో శ్రీనివాస్, రిసోర్స్ పర్సన్‌లు స్వామి,పద్మజ, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు లింగన్న,సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

సిరికొండ: మండలంలోని తూంపల్లి జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థిని అఖిల జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికైనట్లు పీడీ నాగేష్ తెలిపారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని మాండసోర్‌లో ఈ నెల 9నుంచి 13వరకు జరిగే జాతీయ స్థాయి పోటీల్లో ఆమె పాల్గొననున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా మంగళవారం అఖిలను ఎంఈవో రాములు, ఉపాధ్యాయులు, వీడీసీ సభ్యులు అభినందించారు.

తొలి రాష్ట్రపతి జయంతి వేడుకలు



సిరికొండ: మండలంలోని రావుట్ల జెడ్పీహెచ్‌ఎస్‌లో మంగళవారం దేశ తొలి రాష్ట్రపతి బాబు రాజేంద్ర ప్రసాద్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఉపాధ్యాయులు బాలయ్య, దేవిసింగ్, ఉమాశేఖర్, పోశెట్టి, శ్రీనివాస్, రవి, సుధీర్, ప్రవళిక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా బ్యాంక్ వార్షికోత్సవం

నిజామాబాద్ రూరల్: నగరంలోని బంధన్ బ్యాంక్ 4వ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బ్యాంక్ సిబ్బంది కేక్ కట్ చేసి, వేడుకలు నిర్వహించారు. శబ్ద తరంగిణి సంస్థ నిర్వాహకులు సేర్ల దయానంద్, మేనేజర్ ప్రవీణ్‌కుమార్, డిప్యూటీ మేనేజర్ సంతోష్‌కుమార్

ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్‌లో జిల్లా ఉపాధ్యాయుడు



నిజామాబాద్ అర్బన్: అస్సాం రాష్ట్రంలోని గౌహతిలో ఇటీవల ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ నిర్వహించారు. కార్యక్రమంలో నగరంలోని దుబ్బ పాఠశాల ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు ముద్దు కృష్ణ పాల్గొన్నారు. యంగ్ సైంటిస్ట్ విభాగంలో ముద్దుకృష్ణ తాను రీసెర్చ్ చేసిన పేపర్‌ను ఈ విభాగంలో వివరించారు.

డిమార్ట్ ప్రారంభం



నిజామాబాద్ అర్బన్: నగరంలోని బైపాస్ రోడ్డు ప్రాంతంలో నూతనంగా నిర్మించిన డిమార్ట్ విక్రయ కేంద్రం ప్రారంభమైంది. మంగళవారం డిమార్ట్‌ను భూమి యజమానులు వెంకటనర్సింహా రెడ్డి, షేక్ తాహెర్ అహ్మద్, సయిద్ అలీలు ప్రారంభించారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత



ధర్పల్లి: మండలంలోని రామడుగులో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను సోమవారం రాత్రి పట్టుకున్నట్లు ఎస్సై రామకృష్ణ మంగళవారం తెలిపారు. ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో గ్రామంలో దాడి చేసి ఇసుకను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. ట్రాక్టర్‌ను పీఎస్‌కు తరలించి మైనింగ్ అధికారులకు సమాచారం అందించినట్లు తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

ఏఆర్ ఎస్సైకి ఘన నివాళి



ఖలీల్‌వాడి: నిజామాబాద్ ఏఆర్ ఎస్సైగా పని చేస్తున్న ఎ సాలోమన్‌రాజ్ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రిలో మంగళవారం మృతి చెందారు. మృతదేహాన్ని కంఠేశ్వర్‌లో ఉన్న ఆయన స్వగృహానికి కుటుంబీకులు తీసుకున్నారు. ఏఆర్ ఏసీపీ నాగయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట రిజర్వ్ సీఐ సతీశ్, ఏఆర్ ఎస్సై శ్రావణ్ కుమార్, అసోసియేషన్ ప్రెసిడెంట్ షకీల్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

నేడు బేస్‌బాల్ జిల్లా జట్టు ఎంపిక

డిచ్‌పల్లి: మండలంలోని సుద్దపల్లి శివారులోని సాంఘిక సంక్షేమ గురుకుల క్రీడామైదానంలో బుధవారం బేస్‌బాల్ జిల్లా సీనియర్ మహిళల జట్టు ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా బేస్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్ మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సొప్పరి వినోద్ మంగళవారం పేర్కొన్నారు. ఆసక్తి గల క్రీడాకారిణులు బుధవారం ఉదయం 10 గంటలకు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు జ్యోత్స్న, కోచ్ మౌనికలకు రిపోర్ట్ చేయాలని సూచించారు.

పీజీ కోర్సుల్లో స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించాలి



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని పీజీ కోర్సులతో పాటు ఎల్‌ఎల్‌బీ, బీఈడీ కోర్సులకు సంబంధించిన ఖాళీ సీట్లను స్పాట్ కౌన్సెలింగ్ ద్వారా భర్తీ చేయాలని వర్సిటీ విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం వారు హైదరాబాద్‌కు వెళ్లి రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ.. తెయూలో ప్రతి సంవత్సరం పీజీ కోర్సులతో పాటు ఎల్‌ఎల్‌బీ, బీఈడీ కోర్సులకు సంబంధించిన సీట్లు మిగిలిపోతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నత విద్యామండలి రాష్ట్రంలోని ప్రైవేటు కళాశాలలకు అనుమతులు ఇస్తూ, ప్రభుత్వ యూనివర్సిటీలకు స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించుకునే అవకాశం ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. అలాగే యూనివర్సిటీలో అడ్మిషన్ తీసుకున్న ప్రతి విద్యార్థికి హాస్టల్ సౌకర్యం కల్పించాలని విన్నవించారు. మిగిలిన సీట్ల భర్తీకి అవకాశం కల్పించేందుకు కృషి చేస్తామని ఉన్నత విద్యామండలి ఛైర్మన్ హామీ ఇచ్చారని వారు తెలిపారు. నాయకులు పుప్పాల రవి, అనిల్, కర్క గణేష్, బొబ్బిలి కల్యాణ్, రాంజీ పాల్గొన్నారు.

ముదిరాజ్‌లను ఆర్థికంగా బలోపేతం చేస్తాం


ముదక్‌పల్లి పెద్దమ్మ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి


రూరల్ క్యాంపు కార్యాలయంలో కేక్‌కట్ చేస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

నిజామాబాద్ రూరల్: ముదిరాజ్‌లను ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేస్తామని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. మోపాల్ మండలం ముదక్‌పల్లి గ్రామ శివారులోని పెద్దమ్మ ఆలయ వార్షికోత్సవానికి మంగళవారం ఆయన హాజరయ్యారు. పెద్దమ్మ ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీ ఏలోకి మార్చుతామని ఇట్టి విషయంపై సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించి, అసెంబ్లీలో కూడా ముదిరాజ్‌ల సంక్షేమం కోసం మాట్లాడుతానని హామీ ఇచ్చారు. మంచిప్ప రిజర్వాయర్ పాత డిజైన్ ప్రకారమే నిర్మించి రైతులకు న్యాయం చేస్తామన్నారు. న్యాల్‌కల్, సిర్‌పూర్, ముదక్‌పల్లి రోడ్లు డబుల్‌రోడ్డుగా మార్చి ప్రయాణికులకు ఇబ్బందులు కలుకుండ చూస్తామన్నారు. బాడ్సి శేఖర్‌గౌడ్, బాగిర్తి బాగారెడ్డి, ఆగ్గు భోజన్న, సాయరెడ్డి, గంగారెడ్డి, మోహన్‌రెడ్డి, దాసరి శ్రీధర్, వైస్‌ఛైర్మన్ రాజాకిషన్ తదితరులు పాల్గొన్నారు.

నిధులు కేటాయించండి

జక్రాన్‌పల్లి: గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించాలని పడకల్ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు కోరారు. ఈమేరకు వారు మంగళవారం రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యేను సత్కరించారు. వీడీసీ సభ్యులు ధను, ప్రసాద్, విజయ్, సుచిత్, నాయకులు చిన్నారెడ్డి,పురుషోత్తం,శ్రీధర్,విఠల్ ఉన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంబురాలు

నిజామాబాద్ రూరల్: రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి గెలిచి మంగళవారానికి సంవత్సర కాలం పూర్తవుతున్న నేపథ్యంలో కంఠేశ్వర్ బైపాస్‌లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రూరల్ మండలాల కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు నిర్వహించారు. టపాకాయాలు కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే భూపతిరెడ్డితో కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేయించి, సన్మానించారు. ఎమ్మెల్యే రూరల్ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఏడాదిలో హామీలన్నీ అమలుచేశాం


నగరంలో మాట్లాడుతున్న వేణుగోపాలాచారి


సభలో పాల్గొన్న ప్రజలు

- త్వరలోనే ఇందిరమ్మ ఇళ్లు అందిస్తాం
- కాంగ్రెస్ సీనియర్ నేత సముద్రాల వేణుగోపాలాచారి

నిజామాబాద్ సిటీ: పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో సాధ్యంకాని హామీలన్నీ సంవత్సరం కాలంలోనే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అమలుచేసిందని, రానున్న నాలుగేళ్ల సమయంలో అన్ని హామీలన్నీ నెరవేరుస్తామని ప్రజాపాలన విజయోత్సవ సమన్వయకర్త సీనియర్ నాయకుడు సముద్రాల వేణుగోపాలాచారి అన్నారు. జిల్లాకేంద్రంలోని చంద్రశేఖర్‌కాలనీ, గౌతంనగర్‌లలో మంగళవారం ప్రజాపాలన విజయోత్సవ సభలు నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్‌పార్టీ మహిళల పక్షపాతి అన్నారు. త్వరలోనే ఇందిరమ్మ ఇళ్లు కూడా మంజూరుచేస్తారని హామీ ఇచ్చారు. త్వరలో జరగబోయే మున్సిపల్, స్థానికసంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితమవుతుందన్నారు. సుడా ఛైర్మన్, నగర అధ్యక్షుడు కేశ వేణు, నాయకులు జావేద్ అక్రం, రత్నాకర్, కెప్టెన్ శ్రీనివాస్‌రెడ్డి, స్వామిగౌడ్, షేక్ నూరుద్దీన్, షేక్ సాబీర్, ఖుద్దూస్, ఆరూన్‌ఖాన్, ఫహీం, శ్రీశైలం, రామకృష్ణ తదితరులున్నారు.

సమాచారం..

దరఖాస్తుల ఆహ్వానం

డిచ్‌పల్లి: మండలంలోని సుద్దపల్లి గురుకుల బాలికల పాఠశాల/కళాశాలలో ఖాళీగా ఉన్న పీజీటీ ఫిజికల్ సైన్స్ సబ్జెక్టు పోస్టు భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ నళిని ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత సబ్జెక్టులో ఎంఎస్సీ, బీఈడీ చదివిన వారు అర్హులని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు సంబంధిత ధ్రువపత్రాలతో బుధవారం ఉదయం పాఠశాలలో నిర్వహించనున్న డెమో క్లాస్‌కు హాజరు కావాలని ప్రిన్సిపాల్ సూచించారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	220	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	79,100	వెండి(కిలో)	94,500
22 క్యారెట్స్	72,982		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	35	50	గాజరుగడ్డ	50	70
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	25	40
బీరకాయ	30	50	దోసకాయ	30	50
దొండకాయ	40	80	ఆలుగడ్డ	35	50
బీర్నిసుకాయ	50	80	గోబిగడ్డ	25	50
కాకరకాయ	40	80	గోబిపువ్వు	50	90
వంకాయ	40	60	బీట్‌రూట్	50	90
పాలకూర	30	50	కరివేపాకు	50	70
మెంతికూర	50	70	చామగడ్డ	40	70
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	80	చిక్కుడు	50	75
క్యాప్సికం	60	90			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఫిషియన్)

స్క్రీన్-1 అమరన్(తెలుగు)-10.25
భైరతి రణగల్(తెలుగు)-1.30,7.35
రోటి కపడా రొమాన్స్ - 4.30 10.30

స్క్రీన్-3 మోనా-02(ఇంగ్లీష్ 3డీ)-11.00, 7.35,10.30
ఇష్క్(తెలుగు)-1.30
రోటి కపడా రొమాన్స్(తెలుగు)-4.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 అమరన్ (తెలుగు) - 12.00 , 7.00, 10.30 - భైరతి రణగల్(తెలుగు)-4.05

స్క్రీన్-2 మోనా-2(3డీ ఇంగ్లీష్)-11.00,1.25, 6.45, 9.10
కేశవ చంద్ర రమావత్(కేసీఆర్)-తెలుగు-3.50

స్క్రీన్-3 ఝూన్సీ ఐపీఎస్(తెలుగు)-10.25
ఫస్ట్ కేస్ ఆఫ్ ఉద్వేగం(తెలుగు)-1.45
భైరతి రణగల్(తెలుగు)-4.30
లక్కీ భాస్కర్(తెలుగు)-7.25
జీబ్రా(తెలుగు)- 10.40

స్క్రీన్-4 కేశవ చంద్ర రమావత్(కేసీఆర్)-(తెలుగు)-10.05
రోటి కపడా రొమాన్స్ (తెలుగు)-1.00,7.15
ఉక్కు సత్యాగ్రహం(తెలుగు)-4.15
భైరతి రణగల్(తెలుగు)-10.30

లలితామహల్ భైరతి రణగల్(తెలుగు)

దేవి జీబ్రా(తెలుగు)-11.15,6.15
మెకానిక్ రాకీ (తెలుగు)-2.15,9.15

నటరాజ్ అమరన్ (తెలుగు)

విజయ్ ఇష్క్ (తెలుగు)

క్లుప్తంగా

ప్రభుత్వాస్పత్రులను అభివృద్ధి చేయాలి



సిరికొండ: ప్రభుత్వాస్పత్రులను అభివృద్ధి చేయాలని ప్రగతిశీల మహిళ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గోదావరి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వాస్పత్రిలో సౌకర్యాలు, వసతులు, వైద్యం, రోగుల పరిస్థితిపై పీవో డబ్ల్యూ, పీవైఎల్ ఆధ్వర్యంలో మంగళవారం సర్వే నిర్వహించారు. గోదావరి మాట్లాడుతూ.. ప్రజలకు వైద్య సేవలందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. డాక్టర్లు, ఇతర పోస్టులను భర్తీ చేయడం లేదన్నారు. రమ, అనీస్, దామోదర్, బాబన్న, సాయారెడ్డి, సత్తెవ్వ, మానస, పుష్పలత, జమున, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

కార్మికులను క్రమబద్ధీకరించాలి



సిరికొండ: గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికులను రెగ్యులర్ చేయాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీవో 51ని రద్దు చేయాలన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మండలాధ్యక్షుడు రాజలింగం, రాజన్న, బొర్రన్న, ప్రభాకర్, ఖదీర్, సాయిలు, సాయవ్వ, లహరి పాల్గొన్నారు.

ఆటోల బంద్‌ను జయప్రదం చేయాలి



నిజామాబాద్ సిటీ: ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7న జరిగే రాష్ట్రవ్యాప్త ఆటో, మోటార్ల బంద్‌ను విజయవంతం చేయాలని కార్మిక సంఘాల నాయకులు కోరారు. ఈమేరకు మంగళవారం జిల్లాకేంద్రంలోని కోటగల్లిలో బంద్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా టీయూసీఐ, ఏఐటీయూసీఐ, సీఐటీయూ, బీఆర్‌టీయూ, ఐఎఫ్‌టీయూ ఆటో యూనియన్ల నాయకులు మాట్లాడుతూ.. మహిళలకు ఉచిత బస్సు పథకం వల్ల తమ జీవనోపాధి అస్తవ్యస్తంగా మారిందన్నారు. ప్రతి ఆటోడ్రైవరుకు రూ.15వేలు ఆర్థిక సహాయం అమలు చేయాలని డిమాండ్ చేశారు. రవాణారంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ ఉదాసీన వైఖరిని నిరసిస్తూ ఆటోబంద్‌ను నిర్వహిస్తున్నామన్నారు. నాయకులు ముష్క సుధాకర్, హన్మాండ్లు, కటారి రాములు, శ్రీనివాస్, శివకుమార్, గంగాధర్, సాయిలు, జబ్బార్, విటల్, మోయిన్, సాయికుమార్, సయ్యద్ రఫీయుద్దీన్, అబ్దుల్ ముజీబ్, మారుతి, నబీ, షేక్ అక్లాక్, సల్మాన్ ఖాన్, షేక్ సోహెల్, వసీం, బాలాజీ, రాజేందర్, మోహన్ పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి



నిజామాబాద్ సిటీ: జిల్లాలో పనిచేస్తున్న ఆశలకు పల్స్‌పోలియో పెండింగ్ వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. ఈమేరకు వారు మంగళవారం జిల్లా వైద్యశాఖ అధికారిణి రాజశ్రీకి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం నూర్జహాన్ మాట్లాడుతూ.. డిసెంబర్‌లో లెప్రసీ సర్వే కోసం ట్రైనింగ్స్ ప్రారంభించారని, ముందుగా వారికి రావలసిన పెండింగ్ డబ్బులు ఇచ్చిన తర్వాతనే కొత్త విధులు అప్పగించాలన్నారు. కరోనా రిస్క్ అలవెన్స్ కూడా సరిగా ఇవ్వలేదన్నారు. ఆశాలకు రూ.18వేల వేతనం, ఈఎస్ఐ, పీఎఫ్ కల్పించాలన్నారు. నాయకులు రేణుక, రాధ, పుష్ప, సరిత, సుమలత పాల్గొన్నారు.

శ్రీకాంత్‌చారికి ఘన నివాళి



నిజామాబాద్ అర్బన్: నగరంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు కాసోజు శ్రీకాంత్‌చారీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీకాంత్ చిత్రపటానికి జెడ్పీ మాజీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ నాయకులు సత్యప్రకాష్, శంకర్, రాజు, ఉదయ్‌కుమార్, కృష్ణ, అనిల్, భూపతి, సాబిక్‌లు పాల్గొన్నారు.